# స్కంద షష్ఠి కవచం

### కురల్ వెంప (ప్రార్ధన)

తుదిప్పోర్క్కు వల్వినై పోమ్, తున్బమ్ పోమ్
నెంజిల్ పదిప్పోర్క్కు శెల్వం పళిత్తుక్ కదిత్తోంగుమ్
నిష్టయుం కైకూడుం
నిమలరరుళ్ కందర్ షష్ఠి కవచం తనై

### కాప్పు

అమర రిడర్ తీర అమరమ్ పురింద
కుమరనడి నెన్జే కుఱి.

### స్కంద షష్ఠి కవచం

షష్ఠియై నోక్క శరవణ బవనార్
శిష్టరు క్కుదవుం శెంకతిర్ వేలోన్
పాదమిరండిల్ పన్మణి చ్చదంగై
గీతం పాడ కింకిణి యాడ ।
మైయ్య నడనం చెయ్యుమ్ మయిల్ వాహననార్ ( 5 )
కైయిల్ వేలాలెనై క్కాక్క వెన్డు వందు
వర వర వేలాయుధనార్ వరుగ
వరుగ వరుగ మయిలోన్ వరుగ

### ప్రార్ధన

సుబ్రహ్మణ్య స్వామి వారి అనుగ్రహము చేత వ్రాయబడిన ఈ స్కంద షష్ఠి కవచం పఠించినవారికి సకల బాధలు తొలగి, చేసిన తపస్సుకు సత్ఫలితములు చేకూరి, ఐశ్వర్య ప్రాప్తి కలుగుతుంది.

### సంకల్పము

దేవతల రక్షణ కొఱకై రాక్షస సంహారము చేసిన దివ్య సుందర శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి పాదముల యందు నా మనసు ఏకాగ్రత పొందు గాక.

### స్కంద షష్ఠి కవచం

భక్తుల అభీష్టములు నెరవేర్చే శ్రీ సుబ్రహ్మణ్య స్వామి నీకు స్వాగతం. నెమలి వాహనుడా, భక్త జన రక్షకుడా, మధుర స్వరములు చేసే నూపురములు ధరించినవాడా, శిఖివాహనా, వెంటనే నీవు వచ్చి నీ శక్తి ఆయుధము చేత మమ్మల్ని రక్షించు తండ్రీ. ( 5 )

ఇందిరన్ ముదలా ఎండిశై పోట్ర
మందిర వడివేల్ వరుగ వరుగ ( 10 )
వాసవన్ మరుగా వరుగ వరుగ
నేశక్కురమగళ్ నిసైవోన్ వరుగ
ఆరుముగం పడైత్త  అయ్యా వరుగ
నీణిడుం వేలవన్ నిత్తం వరుగ
శిరగిరి వేలవన్ శీక్కిరం వరుగ ( 15 )
శరవణ బవనార్ సడుదియిల్ వరుగ ॥

రహణ బవశ రరరర రరర
రివన బవశ రిరిరిరి రిరిరి
విణబవ శరహణ వీరా నమో నమ
నిబవ శరహణ నిఱనిఱ నిఱెన ( 20 )
వశర హణబవ వరుగ వరుగ
అసురర్ కుడి కెడుత్త అయ్యా వరుగ
యెన్నై యాళుమ్ ఇళైయోన్ కైయిల్
పన్నిరెండు ఆయుధం పాశాంకుసముమ్
పరంద విళికళ్ పన్నిరండిలంగ ( 25 )
విరైన్దె సైక్కాక్కా వెలోన్ వరుగ

ఇంద్రుడు, అష్ట దిక్పాలకులు సైతం నీకు వందనం చేసెదరు.
ఓ శరవణభవా, వెంటనే వచ్చి ఈ షష్ఠి కవచం స్తోత్రమును
ఆశీర్వదించు. ( 10 )
దేవేంద్రుని అల్లుడా, వల్లీ మనోహరా, శక్తి ఆయుధము చేత
ధరించిన వాడా, షణ్ముఖా, వేలాయుధుడా, నుదుట
పవిత్రమైన విభూతి ధరించిన వాడా, శరవణభవా, తండ్రీ
సుబ్రహ్మణ్యా తక్షణమే రావయ్యా! ( 15 )
ఓ శరవణభవా, శీఘ్రమే రా, శరవణభవ అనే స్వామి వారి
నామములోని శ, ర, వ, ణ, భ, వ అనే ఆరు అక్షరముల
రూపములో స్వామి కొలువై ఉన్నారు. ఈ అక్షరములను
మార్చి మార్చి పలుకుట వలన, మయూర వాహనుడై వచ్చే
కార్తికేయుని ఆగమనం తెలియచేస్తుంది. అటువంటి ఓ
శరవణభవ! నమస్తే నమస్తే నమో నమః ( 20 )
నాలోనే నివసించే వాడా, రాక్షస సంహారం చేసిన వాడా,
నన్ను పాలించే ఓ సుబ్రహ్మణ్యేశ్వరా స్వామీ! నన్ను
రక్షించడానికి నీవు ద్వాదశ హస్తములతో ఆయుధములను,
పన్నెండు పాశము, అంకుశము లను ధరించి ఉన్నావు.
ద్వాదశాక్షా, రాజీవ లోచనా, నీ యొక్క ప్రసన్న దృక్కులను
మా యందు ప్రసరింప చేసి, మమ్ము రక్షించుము తండ్రీ. ( 25)

ఐయుం కిలియుం అడైవుడన్ సౌవుమ్
ఉయ్యొళి సౌవుమ్ ఉయిరైయుమ్ కిలియుం
కిలియుం సౌవుమ్ కిళరొళి యైయుమ్
నిలై పెట్రెన్'మున్ నిత్తముమ్ ఒళిరుమ్ ( **30** )
షణ్ముగన్ నీయుమ్ తనియొళి యొవ్వుమ్
కుండలియాం శివ గుహన్ దినం వరుగ ॥

ఆరు ముగముమ్ అణిముడి ఆఱుమ్
నీఱిడు నెట్రియుం నీండ పురువముమ్
పన్నిరు కణ్ణుమ్ పవళచ్చెవ్వాయుమ్ ( **35** )
నన్నెఱి నెట్రియిల్ నవమణిచ్చుట్టియుమ్
ఈరాఱు సెవియిల్ ఇలగు కుండలముమ్
ఆఱిరు తిణ్ పుయత్ తళగియ మార్బిల్
పల్బూషణముమ్ పదక్కమున్ తరిత్తు
నన్మణిపూణ్డ  నవరత్న మాలైయుమ్ ( **40** )
ముప్పురి నూలుమ్ ముత్తణి మార్బుమ్
చెప్పళగుడయ తిరువయి ఱున్ది యుమ్
తువండ మరుంగిల్ శుడరొళి పట్టుమ్
నవరత్నం పదిత్త నట్చీరావుమ్
ఇరుతొడైయళగుమ్ ఇణైముళందాళుం ( **45** )

నన్ను రక్షించడానికి వెంటనే రా సుబ్రహ్మణ్యా, మధురం గా
పలికే ఐం, ఆత్మ స్వరూపమైన క్లీం, తెజోరూపమైన సౌం అనే
బీజాక్షరముల చేత తెలియబడే వాడా, మాకు ప్రత్యక్షం అవ్వు
తండ్రీ. ఈ శ్లోకములో ఉన్నవి బీజాక్షరములు. వీటిని
పఠించడం వలన, విశేషమైన శక్తి కలుగుతుంది. ( **30** )
ఓ షణ్ముఖా, జ్యోతి స్వరూపా, ప్రతీ రోజూ నన్ను రక్షించ
తప్పకుండా దయచేయి. కుండలినీ శక్తికి ప్రతి రూపమా, శివ
పుత్రా, ఆరు కిరీటములతో అలంకరింపబడిన షణ్ముఖా, పవిత్ర
విభూతిచే అలంకరింపబడిన ఫాల భాగముతో, పన్నెండు
విశాలమైన నేత్రములతో పగడము వంటి నోటితో రా తండ్రీ(**35**)
నవరత్నములు పొదగబడిన ఫాల భాగముతో, పన్నెండు
చెవులలో ప్రకాశవంతమైన కుండలములతో, సర్వాలంకరణ
భూషితుడవై, పన్నెండు భుజ కీర్తులతో, నవరత్న ఖచిత
పూల మాలలతో విభూషితుడవై రావయ్యా ఓ
సుబ్రహ్మణ్యేశ్వరా! (**40**)
పవిత్రమైన మూడు పోగుల యజ్ఞోపవీతము ధరించిన
వాడవై, ముత్యములతో అలంకరింపబడిన వాడివై, అందమైన
ప్రస్తుతి చేయబడిన వస్తి భాగముతో, కటి భాగములో బంగారు
మొలనూలు, పట్టు పీతాంబరం ధరించిన వాడవై, అందమైన
బలిష్టమైన ఊరువులు గలవాడవై దయచేయి మురుగా! (**45**)

తిరువడి యదనిళ్ శిలంబొలి ముళంగ
సగగణ సగగణ సగగణ సగణ
మొగమొగ మొగమొగ మొగమొగ మొగన
నగనగ నగనగ నగనగ నగన
డిగుకుణ డిగుడిగు డిగుకుణ డిగుణ ( **50** )
రరరర రరరర రరరర రరర
రిరిరిరి రిరిరిరి రిరిరిరి రిరిరి
డుడుడుడు డుడుడుడు డుడుడుడు డుడుడు
డగుడగు డిగుడిగు డంగు డింగుగు
విందు విందు మయిలోన్ విందు ( **55** )
ముందు ముందు మురుగవేల్ ముందు ॥

యెందనై యాళుమ్ ఏరగచ్చెల్వ
మైన్దన్ వేండుమ్ వరమగిళ్ న్దుదవుమ్
లాలా లాలా లాలా వేశముమ్
లీలా లీలా లీలా వినోదనెన్రు ( **60** )
ఉన్తిరువడియై ఉఱుదియెన్రెణ్ణుమ్
ఎన్తలైవైత్తున్ ఇణైయడికాక్క
ఎన్నుయిర్కుయిరాం ఇఱైవన్ కాక్క
పన్నిరు విళియాల్ బాలనైక్కాక్క

నీ దివ్య పాదములకు ఉండే నూపురములు క్రింది విధముగా
తెలిపిన అద్భుతమైన శబ్దము చేయును. సగగణ సగగణ
సగగణ సగణ మొగమొగ మొగమొగ మొగమొగ మొగన
నగనగ నగనగ నగనగ నగన డిగుకుణ డిగుడిగు డిగుకుణ
డిగుణ ( **50** )
మయూర వాహనుడా, షణ్ముఖా వేగముగా రా తండ్రీ. ( **55** )
రావయ్యా రావయ్యా మురుగా, శక్తి శూలము చేపట్టినవాడా,
స్వామిమలై నాథా, నన్ను యేలగ రావయ్యా, పట్టు పీతాంబర
ధారివై, ఎప్పుడూ ఆటలాడే చిద్విలాస మోముతో ఉండే ఓ
కార్తికేయా చిరునవ్వుతో నీ బిడ్డలమైన మాకు వరములు
కటాక్షించుము. ( **60** )
నీ పాద పద్మముల యందు అచంచల విశ్వాసము కలిగి, నీ
పాదముల యందు శిరస్సు తాటించి నమస్కరించే భాగ్యం
కలుగజేసి, మమ్మల్ని రక్షించు తండ్రీ. పరమాత్మ స్వరూపా
సుబ్రహ్మణ్యా, నీ యొక్క పన్నెండు నేత్రములతో మమ్ము
రక్షించు. నీ యొక్క అందమైన శక్తి ఆయుధము నా
ముఖమును రక్షించు కాక. ( **65** )

అడియేన్ వదనమ్ అళగువేల్ కాక్క ( 65 )
పొడిపునై నెట్రియై పునిదవేల్ కాక్క
కదిర్వే లిరండుమ్ కణ్ణినైక్కాక్క
విదిసెవి యిరండుం వేలవర్ క్కాక్క
నాసిగ ళిరండుమ్ నల్వేల్ కాక్క
పేశియ వాయ్దనై పెరువేల్ కాక్క ( 70 )
ముప్పత్తిరుపల్ మునైవేల్ కాక్క
శెప్పియనాపై శెవ్వేల్ కాక్క ॥

కన్న మిరండుమ్ కదిర్వేల్ కాక్క
ఎన్నిళంగళుత్తై ఇనియవేల్ కాక్క
మార్పైరత్న వడివేల్ కాక్క ( 75 )
శేరిలముల్లైమార్ తిరువేల్ కాక్క ।
వడివే లిరుతోళ్ వళం పెఱక్కాక్క
పిడరిగళిరండుమ్ పెర్వేల్ కాక్క
అళగుడన్ ముదుగై ఆరుళ్వేల్ కాక్క
పళుపదినాఱుం పరువేల్ కాక్క ( 80 )
వెట్రివేల్ వయిట్రై విళంగ వేకాక్క
శిట్రిడైయళగు అచ్చెవ్వేల్ కాక్క
నాణాం కయిట్రై నల్వేల్ కాక్క

పవిత్రమైన, ప్రకాశవంతమైన అద్భుతమైన నీ శక్తి శూలము విభూతి చే ధరింపబడిన నా ఫాల భాగమును రక్షించు గాక.
నీ శక్తి ఆయుధము నా రెండు నేత్రములను రక్షించు గాక,
నీ శక్తి ఆయుధము నా రెండు చెవులను రక్షించు గాక,
నీ శక్తి ఆయుధము నా నాశికాపుటములను రక్షించు గాక,
నీ శక్తి ఆయుధము నా నోటిని రక్షించు గాక. ( 70 )
స్వామీ, నీ యొక్క శక్తి ఆయుధము - నా ముప్పైరెండు దంతములను రక్షించు గాక, నీ శక్తి ఆయుధము నా నాలుకను రక్షించు గాక, నీ శక్తి ఆయుధము నా రెండు బుగ్గలను రక్షించు గాక, నీ శక్తి ఆయుధము మృదువైన నా కంఠమును రక్షించు గాక, రత్నములతో పొదగబడిన నీ శక్తి ఆయుధము నా వక్ష స్థలమును రక్షించు గాక. ( 75 )
పవిత్రమైన నీ శక్తి నా హృదయ స్థానమును రక్షించు గాక, నీ శక్తి ఆయుధము నా భుజములను రక్షించు గాక, గొప్పదైన నీ శక్తి ఆయుధము నా మెడ వెనుక భాగమును రక్షించు గాక, సుందరమైన నీ శక్తి ఆయుధము నా వీపు భాగమును రక్షించు గాక, తేజోమయమైన నీ శక్తి ఆయుధము నా పదహారు ప్రక్కటెముకలను రక్షించు గాక. ( 80 )
స్వామీ, జయమునిచ్చే నీ శక్తి ఆయుధము నా ఉదరమును రక్షించు గాక, అందమైన నీ శక్తి ఆయుధము నా నడుము

ఆణ్ పెణ్ణ్ కురిగళ్తై అయిల్వేల్ కాక్క
పిట్టమిరండుం పెరువేల్ కాక్క ( 85 )
వట్టక్కుదత్తై వల్వేల్ కాక్క
పణైత్తొడైయిరండుం పరువేల్ కాక్క
కణైక్కాల్ ముళందాల్ కదిర్వేల్ కాక్క ॥

ఐవిరలడియిణై అరుళ్ వేల్ కాక్క
కైగళిరండుం కరుణై వేల్ కాక్క ( 90 )
మున్ కైయిరండుం మురణ్వేల్ కాక్క
పిన్ కైయిరండుం పిన్నవళ్ ఇరుక్క ।
నావిల్ సరస్వతి నట్రుణైయాగ
నాబిక్కమలం నల్వేల్ కాక్క
ముప్పాల్ నాడియై మునైవేల్ కాక్క ( 95 )
ఎప్పొళుదుంఎనై ఎదిర్వేల్ కాక్క
అడియేన్ వశనమ్ అశైవుళ నేరమ్
కడుగవేవందు కనకవేల్ కాక్క
వరుమ్ పగల్ తన్నిల్ వజ్రవేల్ కాక్క
అరైయిరుళ్ తన్నిల్ అనయవేల్ కాక్క ( 100 )
ఎమత్తిల్ సామత్తిళ్ ఎదిర్వేల్ కాక్క
తామదంనీక్కి చ్చదుర్వేల్ కాక్క

భాగమును రక్షించు గాక, నీ శక్తి ఆయుధము నా మొల
త్రాడును రక్షించు గాక, మనోహరమైన నీ శక్తి ఆయుధము
నా ప్రత్యుత్పత్తి భాగములను రక్షించు గాక, ఉన్నతమైన నీ
శక్తి ఆయుధము నా రెండు మూత్ర పిండములను రక్షించు
గాక. ( 85 )
పెద్దదైన నీ శక్తి ఆయుధము నా పెద్ద ప్రేగులను రక్షించు గాక,
బరువైన నీ శక్తి ఆయుధము నా ఊరువులను రక్షించు గాక,
నీ ప్రకాశవంతమైన శక్తి ఆయుధము నా మోకాళ్లను,
పిక్కలను రక్షించు గాక, నీ శక్తి ఆయుధము నా
పాదములను రక్షించు గాక, దయార్ద్రమైన నీ శక్తి
ఆయుధము నా రెండు హస్తములను రక్షించు గాక. ( 90 )
బలమైన నీ శక్తి ఆయుధము నా మోచేతులను రక్షించు గాక,
మహాలక్ష్మీ అమ్మ నా బాహువుల యందు ఉండు గాక,
సరస్వతీ మాత నా జిహ్వాగ్రము నందు ఉండు గాక, నీ శక్తి
ఆయుధము నా నాభి కమలమును రక్షించు గాక,
తీక్షణమైన నీ శక్తి ఆయుధము నా నాడీ మండలములను
(ఇడ, పింగళ, సుషుమ్న) రక్షించు గాక. ( 95 )
నీ శక్తి ఆయుధము నన్ను ఎల్లప్పుడూ రక్షించు గాక, నీ
బంగారు శక్తి ఆయుధము నేను జీవించి ఉన్నంత వరకు
నన్ను త్వరగా రక్షించు గాక, వజ్రం వంటి నీ శక్తి ఆయుధము

కాక్క కాక్క కనకవేల్ కాక్క
నోక్క నోక్క నొడియిల్ నోక్క ॥

తాక్క తాక్క తడయఅతాక్క ( 105 )
పార్క పార్క పావం పొడిపడ
పిల్లి శూనియం పెరుంపగైయగల
వల్ల బూదం వలాట్టిగ ప్పేయ్ గళ్ ।
అల్లఱ్పడుత్తుం అడంగామునియుమ్
పిళ్ళైగల్ తిణ్ణుమ్ పుళైక్కడై మునియుమ్ ( 110 )
కొళ్ళివాయ్ ప్పేయ్ గళుం కుఱళై ప్పేయ్ గళుం
పెణ్ గళైత్తొడరుం బ్రమ్మరాచ్చదరుం
అడియనైక్కండాల్ అలఱిక్కలంగిడ
ఇరిశికాట్టేరి ఇత్తున్బశేనైయుమ్
ఎల్లిను మిరుట్టినుం ఎదిర్పడుం అణ్ణరుం ( 115 )
కనపూశైకొళ్ళుమ్ కాళియోడనైవరుం
విట్టాంకారరుమ్ మిగుబల పేయ్-గళుం
తండియకారరుం చండాలర్గళుమ్
ఎన్పెయర్ శొల్లవుం ఇడివిళున్దోడిడ ॥

నన్ను పగటి పూట రక్షించు గాక. నీ ప్రకాశమైన శక్తి
ఆయుధము నన్ను రాత్రి వేళల రక్షించు గాక. ( 100 )
ప్రజ్ఞ, చాతుర్యంతో నీ శక్తి ఆయుధము నన్ను ఆలస్యముల
నుండి రక్షించు గాక, నీ బంగారు శక్తి ఆయుధము నన్ను
రక్షించు గాక, నాకు వేగముగా దర్శనము కలుగు గాక, నీ శక్తి
ఆయుధము ఛేదించి, ఛేదించి నా సమస్యలన్నిటినీ
నిర్మూలించు గాక. ( 105 )
స్వామీ నీ శక్తి వల్ల, నా పాపములన్నీ భస్మం అవు గాక,
నాకు శత్రు బాధ తొలగు గాక, భూత ప్రేత పిశాచాలు, బ్రహ్మ
రాక్షసులు మొదలగునవి అన్నీ నన్ను చూడగానే
భయముతో పారిపోవు గాక. ( 110 )
స్వామీ, నీ శక్తి ఆయుధము యొక్క ప్రభావము వల్ల, రాత్రి
పూట సంచరించే అన్ని రకముల భూత, ప్రేత పిశాచాలు
అన్నీ నా పేరు వినగానే వాటి మీద పిడుగు పడిన రీతిలో,
భయముతో పారిపోవు గాక. ( 115 )
షణ్ముఖా తండ్రీ, నీ శక్తి వల్ల, నాకు ఎటువంటి శత్రువుల
నుండి ఆపదలు రాకుండా, వారు భయముతో వణుకుతూ,
నమస్కరించి పారిపోవు గాక. ( 120 ) ( 125 ) ( 130 )

ఆనైయడియనిల్ అరుంపావైగళుమ్ ( 120 )
పూనైమయిరుం పిళ్ళైగళ్ ఎన్బుమ్
నగముం మయిరుం నీణ్ ముడిమండైయుం
పావైగళుడనే పలగలశత్తుడన్ I
తరయిఱ్పుదైత్త వంచనై తనైయుమ్
ఒట్టియపావైయుం ఒట్టియ చెరుక్కుమ్ ( 125 )
కాశుం పణముం కావుడన్ శోరుమ్
ఓదుమంజనముం ఒరువళిప్పోక్కుం
అడియనైక్కండాల్ అలైందు-
కులైందిడ, మాట్రార్ వంచగర్ వందు వణంగిడ
కాలదూ దాళైనైక్కండాల్ కలంగిడ ( 130 )
అంజి నడుంగిడ అరండు పురండిడ
వాయ్-విట్టలఱి మదికెట్టోడ
పడియినిల్ ముట్టప్పాశక్కయిట్రాల్
కట్టుడనంగమ్ కదఱిడ క్కట్టు
కట్టి యురుట్టు కాల్ కైముఱియ ( 135 )
కట్టు కట్టు కదఱిడక్కట్టు
ముట్టు ముట్టు ముళిగళ్ పిదుంగిడ
శెక్కు శెక్కు శెదిల్ శెదిలాగ
చొక్కు చొక్కు శూర్పగైచ్చొక్కు II

తండ్రీ సుబ్రహ్మణ్యా, నా శత్రువులకి నన్ను చూసి భయం
కలిగేలా చూడు స్వామీ, వాళ్ళు భయముతో అరుస్తూ భూమి
మీద పడి దొర్లేలా చేయి స్వామీ, నీ యొక్క పాశాంకుశముతో
వాటిని బంధించివేయి. వాటిని బంధించి వాటిని దొర్లించి,
కాళ్ళు చేతులు విరగ్గొట్టు స్వామీ. ( 135 )
వాళ్ళని గట్టిగా అరిచి ఏడిచే వరకు బంధించు స్వామీ, వాటి
కీళ్ళు విరిగేలా మర్దించు స్వామీ, నీ శక్తి ఆయుధముతో
వాళ్ళను చీల్చి చండాడు, కోటి సూర్య ప్రకాశవంతుడవైన
నీవు వాళ్ళని అగ్నిలో దహించేలా చేయి. వాళ్ళు భయముతో
పారిపోయేటట్టు నీ శక్తి ఆయుధము ప్రయోగించు. ( 140 )

కుత్తు కుత్తు కూర్వడివేలాల్ ( 140 )
పట్రు పట్రు పగలవన్ తణలెరి
తణలెరి తణలెరి తణలదువాగ
విడువిడువేలై వెరుండదు ఓడ ।
పులియుం నరియుం పున్నరినాయుం
ఎలియుం కరడియుం ఇనిత్తొడర్న్దోడ ( 145 )
తేలుం పాంబుం చెయ్యాన్ పూరాణ్
కడివిడ విషంగళ్ కడిత్తుయరంగమ్
ఏఱియవిషంగళ్ ఎళిదుడన్ ఇఱంగ
ఒళిప్పుం చుళుక్కుం ఒరుదలై నోయుం
వాదం సయిత్తియం వలిప్పుప్పిత్తం ( 150 )
శూలైసయంగున్మం చొక్కుచ్చిరంగు
కుడైచ్చల్ శిలంది కుడల్విప్పురిది
పక్కప్పిళవై పడర్తొడైవాళై
కడువన్ పడువన్ కైత్తాళ్ శిలంది
పఱ్కుత్తరుణై పరువరైయాప్పుమ్ ॥ ( 155 )

ఎల్లాప్పిణియుం ఎన్ఱనైక్కండాల్
నిల్లాదోడ నీయెనక్కరుళ్వాయ్
ఈరేళులగముం ఎనక్కుఱవాగ

స్వామినాథా! నాకు, పులులు, నక్కలు, తోడేళ్ళు, ఎలుగుబంట్ల వంటి జంతువుల వల్ల ఏ ఆపదా రాకుండా ఉండు గాక, సర్పములు, తేళ్ళు వంటి విష జంతువుల, క్రిమి కీటకాదుల వలన ఆపద రాకుండా ఉండు గాక. ( 145 ) స్వామీ కార్తికేయా, నీ కృప వలన నాకు ఎటువంటి గాయములు, నొప్పులు, శిరోబాధలు, కీళ్ళ నొప్పులు, చలి జ్వరం, పైత్యము, మూర్ఛ, మూలవ్యాధి, వ్రణము, ప్రేగుల సమస్యలు, చర్మ వ్యాధులు, పక్షవాతము, పంటి వ్యాధులు, కుక్క కాటు, పిల్లి కాటు, సాలీడు కాటు మొదలైన అన్ని వ్యాధులు, ప్రమాదాలు కలుగకుండు గాక. ఎటువంటి బాధలు, వ్యాధులు నాకు రాకుండా, నన్ను రక్షించు తండ్రీ. ( 150, 155 )

స్వామీ, ఏడు లోకాల్లో ఉండే వాళ్ళు నాతో స్నేహంగా ఉండు గాక, అందరు స్త్రీలు, పురుషులు, పరిపాలించే రాజులు, నాతో సంతోషముతో, ప్రేమతోనూ కూడిన బంధుత్వము కలుగుగాక. ( 160 )

ఆణుం పెణ్ణుం అనైవరుం ఎనక్కా ।
మణ్ణాలరశరుం మగిళ్ న్దురవాగవూ ( 160 )
ఉన్నైత్తుదిక్క ఉన్తిరునామం
శరహణబవనే శైలొళిబవనే
తిరుపురబవనే తిగళొళిబవనే
పరిపురబవనే పవమొళిబవనే
అరితిరుమురుగా అమరాపదియై ( 165 )
కాత్తుద్దేవర్'గళ్ కడుంశిఱై విడుత్తాయ్
కందా గుహనే కదిర్వేలవనే
కార్తికైమైందా కడంబాకడంబనై
ఇడుంబనైయళిత్త ఇనియ వేల్ మురుగా
తణికాచలనే శంకరన్ పుదల్వా ( 170 )
కదిర్కామత్తుఱై కదిర్వేల్ మురుగా ॥

పళని పదివాళ్ బాలకుమారా
ఆవినన్ కుడివాళ్ అళగియవేలా
చెందిన్మామలైయుఱుం చంగల్వరాయా
శమరాపురివాళ్ షణ్ముగత్తరశే । ( 175 )
కారార్ కుళలాళ్ కలైమగళ్ నన్రాయ్
ఎన్నాఇరుక్కు యానునైప్పాడ

స్వామీ నన్ను ఎల్లప్పుడూ నీ దివ్య నాములను కీర్తించనీ. శరవణ తటాకము నుండి ఉద్భవించిన శరవణభవా, జ్యోతి స్వరూపా, త్రిపుర సుందరీ అమ్మ వారి తనయుడా, ప్రణవ స్వరూపా, కింకిణీ రవములు చేసే నూపురములు ధరించిన వాడా, భవబంధ విమోచనా, లక్ష్మీనారాయణుల అల్లుడా – వల్లీ నాయకా, దేవసేనలను రక్షించిన సేనాపతీ, స్కందా, గుహా, తేజోమయమైన శక్తి ఆయుధము ధరించిన వాడా, ఆరు కృత్తికా నక్షత్రముల పాలు త్రాగి పెరిగిన కార్తికేయా, కదంబవన వాసా, వేలాయుధ మురుగా, ఇడుంబ అనే అసురుడిని ఓడించిన వాడా, షణ్ముఖా నమో నమః ( 165 )
తిరుత్తణి క్షేత్ర నివాసా, శివ పుత్రా ( 170 )
శక్తి వేల్ మురుగా, కదిర్గామ నివాసా, పళని కుమారా, తిరువావిన్గుడి వేలా, సెంథిల్'కుమారా, చెంగల్వరాయా, సమరపురి వాసా, షణ్ముఖా నమో నమః ( 175 )

స్వామీ, సరస్వతీ మాత అనుగ్రహం నాపై ప్రసరించడం వలన, నిన్ను ఈ విధంగా కీర్తించగలిగాను. నా తండ్రివైన నిన్ను కీర్తన చేసి మైమరచి ఆడి, నీ పాద సన్నిధిని (స్కంద సాయుజ్యమును) కోరుతున్నాను. ( 180 )

ఎనైత్తొడర్ప్పి రుక్కుం ఎన్దైమురుగనై
పాడినేన్ ఆడినేన్ ఆవినన్ పూదియై
నేశముడన్ యాన్ నెట్రియిలణియ ( 180 )
పాశ వినైగళ్ పట్రదునీంగి
ఉన్పదం పెఱవే ఉన్నరుళాగ
అన్బుడన్ రక్షి అన్నముంచొన్నముం
మెత్త మెత్తాగా వేలాయుధనార్
సిద్ధిపెట్రడియేన్ శిఱప్పుడన్ వాళ్గ ( 185 )
వాళ్గ వాళ్గ మయిలోన్ వాళ్గ
వాళ్గ వాళ్గ వడివేల్ వాళ్గ
వాళ్గ వాళ్గ మలైక్కురు వాళ్గ
వాళ్గ వాళ్గ మలైక్కుఱమగళుడన్
వాళ్గ వాళ్గ వారణత్తువశన్ ॥ ( 190 )

వాళ్గ వాళ్గ ఎన్వఱుమైగళ్'నీంగ
ఎత్తనైకుఱైగళ్ ఎత్తనైపిళైగళ్
ఎత్తనైయడియేన్ ఎత్తనైశెయ్యినుం
పెట్రవన్ నీగురు పొరుప్పదున్కడన్ I
పెట్రవన్ కుఱమగళ్ పెట్రవళామే ( 195 )
పిళ్ళైయెన్ఱు అన్బాయ్'ప్పిరియం అళిత్తు

నీ విభూతిని నా ఫాల భాగమున ధరించిన వెంటనే నేను
బంధ విముక్తుడను అవుతున్నాను, నీ శరణు కోరి నీ
పాదముల వద్దకు చేరుతున్నాను. దయతో నన్ను కరుణించి,
నన్ను కటాక్షించు తండ్రీ. నాకు భుక్తిని, ఐశ్వర్యమును
ప్రసాదించు. ఓ వేలాయుధా నీ యొక్క అవ్యాజమైన కరుణతో
అనుగ్రహించు.
నేను ధర్మబద్ధముగా జీవించేలా ఆశీర్వదించు. ( 185 )

మయూర వాహనా నీకు జయము జయము
వేలాయుధా నీకు జయము జయము
పర్వత రాజా నీకు జయము జయము
వల్లి సమేత సుబ్రహ్మణ్యా నీకు జయము జయము
కుక్కుటాయా నీకు జయము జయము ( 190 )

పళని స్వామీ, నీకు జయము జయము.
నాకు పేదరికము లేకుండు గాక, నీవే నా గురువు, తండ్రీ, వల్లీ
అమ్మ మా అమ్మ, నన్ను రక్షించు భారము నీదే స్వామీ,
నేను ఎన్ని దోషములను, తప్పిదములను చేసినా,

మైన్దనెన్మ్దున్ మనమగిళ్న్దరుళి
తంజమెన్టడియర్ తళైత్తిడ అరుళ్'శెయ్
కందర్ షష్ఠి కవచం విరుంబియ
బాలన్ దేవరాయన్ పగర్న్దదై ( **200** )
కాలైయిల్ మాలైయిల్ కరుత్తుడన్ నాళుమ్
ఆశారత్తుడన్ అంగంతులక్కి
నేశముడనొరు వినైవదునాగి
కందర్ షష్ఠి కవచమిదనై
సింద్దై కలంగాదు దియానిప్పవర్గళ్ ( **205** )
ఒరునాళ్ ముప్పత్తాఱురుక్కొండు ॥

ఒదియే జపిత్తు ఉగన్దు నీఱణియ
అష్టదిక్కుళ్ళో రడంగలుం వశమాయ్
దిశైమన్న రెణ్మర్ శేర్న్దంగరుళ్వర్
మాట్రలరెల్లాం వందు వణంగువర్ । ( **210** )
నవకోళ్ మగిళ్న్దు నన్మైయళిత్తిడుమ్
నవమదనెనవుమ్ నల్లెళిల్ పెఱువర్
ఎందనాళుమీ రెట్టా వాళ్'వర్
కందర్ కైవేలాం కవసత్తడియై
వళియాయ్ కాణమెయ్యాన్ ( **215** )

మీ బిడ్డలమైన మమ్మల్ని నీ నుండి దూరం కానీయకు
తండ్రీ, మాయందు ఎల్లప్పుడూ ప్రసన్నుడవై కాపాడు. ఈ
స్కంద షష్ఠి కవచమును భక్తి శ్రద్ధలతో ఎవరు చదివినా,
వారినందరినీ రక్షించు స్వామీ. ( **200** )
ప్రతీ రోజు, ఉదయము, సాయంత్రము శుచి కలిగిన వారై,
నొసటన విభూతి ధరించి, భక్తి శ్రద్ధలతో, సుబ్రహ్మణ్య స్వామి
వారిని ధ్యానం చేసి, ఏకాగ్రతతో ఎవరైతే రోజుకి ముప్పై ఆరు
సార్లు శ్రీ దేవరాయ కృతమైన ఈ **స్కంద షష్ఠి కవచం**
చదువుతారో, వారికి స్కంద కృప తప్పక కలుగుతుంది.
వారికి అష్ట దిక్పాలకుల అనుగ్రహము లభిస్తుంది.
ఈ స్కంద షష్ఠి కవచం చదివిన వారు అందరి చేత నమస్కార
యోగ్యత పొందుతారు. నవ గ్రహములు శాంతి పొంది, నవ
గ్రహముల కటాక్షము దొరుకుతుంది. ఈ కవచం పఠించిన
వారు తెజోమయులై, అన్ని వేళలా సుఖ శాంతులతో
జీవిస్తారు. ( **205, 210, 215** )

విళంగుమ్'విళియాల్కాణ వెరుండిడుం పేయ్'గళ్
పొల్లాదవర్రై ప్పొడి పొడి యాక్కుమ్
నల్లోర్ నినైవిల్ నడనం పురియుమ్
సర్వసద్గురు శంకరాత్తడి
అఱిన్దెనదుళ్ళమ్ అష్టలక్ష్మిగళ్ ( 220 )
వీరలక్ష్మిక్కు విరుందుణవాగ
శూర పద్మావైత్తుణిత్త గైయదనాల్
ఇరువత్తేళ్వర్'క్కు ఉవన్దు అముదు అళిత్త
గురుపరన్ పళనిక్కున్డ్రినిలిరుక్కుం
చిన్నక్కుళన్దై శేవడిపోట్రి ( 225 )
ఎనైత్తడుత్తా ట్కోళ ఎన్దనదుళ్ళమ్ ॥

మేవియ వడివుఱుం వేలవాపోట్రి
దేవర్గళ్ సేనాపతియే పోట్రి
కుఱమగళ్ మనమగిళ్ కోవే పోట్రి
దిఱమిగు దివ్వియ దేగా పోట్రి । ( 230 )
ఇడుంబాయుదనే ఇడుంబా పోట్రి
కడంబాపోట్ర కందా పోట్రి
వెడ్చి పునైయుం వేలే పోట్రి
ఉయర్గిరి కనగ సబైక్కోరరశే

ఈ కవచమును చక్కగా పఠించినచో, పరమ సత్యమును
గ్రహించ గలరు. చివరికి స్కంద సాయుజ్యము పొందుతారు.
ఈ కవచము భూత ప్రేతములకు కంట బడిన లేదా వినబడిన
అవి భయకంపితులై పారిపోవును. చెడు ప్రవృత్తి కలవారిని
నాశమొనర్చును. ధార్మికులు, మంచి వాళ్ళు ఈ కవచం
యొక్క మహిమ వలన, సర్వదా ఆనందముగా ఉంటారు.
వారి యొక్క అన్ని (అంతః, బాహ్య) శత్రువులు
నిర్మూలిమ్పబడతాయి. (220)
ఓ షణ్ముఖా, నిన్ను తెలుసుకున్న నా మనసు వీర లక్ష్మి
అమ్మని ధ్యానించేట్టు దీవించు. సూర పద్మ సంహారము చేసి,
దేవతలను గెలిపించి వారికి శాశ్వత అమృతత్వమును
ప్రసాదించిన ఓ నా తండ్రి, గురు గుహా, పళని కుమారా, నమో
నమః ( 225 )
ఎప్పుడూ నా మనసులోనే నివసించే నా తండ్రీ, శక్తి శూల
స్కందా నమో నమః దేవసేనాపతీ నమో నమః, పుళిందేశ
కన్య అయిన వల్లీదేవి నాథా నమో నమః, ఇడుంబాసురుడిని
జయించిన శక్తిపుత్రా, శివగౌరీసుతా, తండ్రీ నమో నమః (230)
స్కందా, కదంబ పుష్పార్చిత సుబ్రహ్మణ్యా, నమో నమః.
నీ శక్తి ఆయుధమునకు నమో నమః

మయిల్నడనం ఇడువోయ్ మలరడి శరణం ( **235** )

***శరణం శరణం శరవణబవ ఓమ్***

***శరణం శరణం షణ్ముగా శరణమ్ ॥***

మయూరవాహనా, కార్తికేయా నీ పాద పద్మములకు నా ప్రణామములు. ( **235** )

***శరణు, శరణు శరవణభవా శరణు***

***శరణు శరణు షణ్ముఖా శరణు ॥***